# SSC PUBLIC EXAMINATIONS : 2021
## MODEL PAPER - 1
## FIRST LANGUAGE - TELUGU

**Class : X** **Max.Marks : 100** **Time : 3.15 Hrs.**

విద్యార్థులకు సూచనలు :

*1. ప్రశ్నాపత్రంలో మూడు విభాగాలుంటాయి.*
*2. ప్రశ్నపత్రం చదువుకోవడానికి 15 ని॥లు, జవాబులు రాయడానికి 3 గం॥లు సమయం ఉంటుంది.*
*3. అన్ని ప్రశ్నలకు సమాధానాలు సమాధాన పత్రంలోనే బుక్‌లెట్ రాయాలి.*
*4. సమాధానాలు స్పష్టంగా, గుండ్రంగా రాయాలి.*

### విభాగము - I

**I. అవగాహన – ప్రతిస్పందన (32 మార్కులు)**

**1. ఈ క్రింది పద్యములలో ఒకదానికి ప్రతిపదార్థం రాయండి.** **1 × 8 = 8 మా.**

"ఆ–యేమి? యొక రాణివాసమును బుణ్యావాసమున్ దెచ్చినా
వాః యే హైందవుడైన నీగతి నమర్యాదన్ బ్రవర్తించునే ?
మా యాజ్ఞన్ గమనింపవో? జయమదోన్మాదంబునన్ రేగి నీ
యాయుస్సూత్రము లీవ త్రుంచుకొనెదో? యౌద్ధత్య మోర్వన్‌జుమీ".

(లేదా)

నీరము తప్తలోహమున నిల్చి యనామకమై నశించు నా
నీరము ముత్యమట్లు నళినీదళ సంస్థితమై తనర్చునా
నీరమె శుక్తిలోబడి మణిత్వము గాంచు సమంచిత ప్రభన్
పౌరుష వృత్తులిట్లధమ మధ్యమ నుత్తము గొల్చువారికిన్

**2. ఈ క్రింది పద్యాలలో ఒక దానిని పాదభంగం లేకుండా పూరించి భావం రాయండి.** **1 × 8 = 8 మా.**

ఉరుగుణవంతు డొడ్లు ........................................................ తాలిమినీయదె వెన్న భాస్కరా!

(లేదా)

తన చూపంబుధి మీద జాచి ............................................ లంఘించుబోన్

**3. రామాయణంలోని ఒక కాండ నుండి ఇచ్చిన క్రింది సంఘటనలను వరుస క్రమంలో రాయండి.** **8 మా.**

అ. సరయూ నదీ తీరంలో 'కోసల' అనే సుప్రసిద్ధ దేశముంది. అందులోనిదే 'అయోధ్యా' అనే మహానగరం.
ఆ. కోసల దేశాన్ని దశరథ మహారాజు పరిపాలిస్తున్నాడు.
ఇ. ప్రజలు ధర్మవర్తనులై సుఖసంతోషాలతో ఉన్నారు.
ఈ. ధర్మ పరాయణుడు, ప్రజలను కన్నబిడ్డలవలె చూచుకొనేవాడు.

**4. ఈ క్రింది అపరిచిత గద్యాన్ని చదివి, ఇచ్చిన ప్రశ్నలకు సమాధానాలు రాయండి.** **8 మా.**

ఒకప్పుడు మానవజాతి ప్రగతికి సంకేతాలుగా భావించబడిన, సాంకేతిక అద్భుతాలు ఈ వేళ పర్యావరణానికి పెద్ద ప్రమాదాలుగా పరిణమిస్తున్నాయి. మన పరిశ్రమలు, కర్మాగారాలు, వాహనాలు, రకరకాల విద్యుత్ పరికరాలు పర్యావరణ కాలుష్యానికి ముఖ్యమైన కారణాలుగా ఉంటున్నాయి. వాతావరణంలో బొగ్గుపులుసు వాయువు, గ్రీన్‌హౌస్ వాయువులు ఎక్కువ అవుతున్నాయి. వీటివలన తీవ్రమైన పర్యావరణ సమస్యలు ఏర్పడతాయని శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు. 2050 నాటికి 15 నుంచి 35 శాతం జంతువులు నశించిపోయే ప్రమాదం ఉందని శాస్త్రవేత్తలు అభిప్రాయపడుతున్నారు.

ప్రశ్నలు :

అ. వాతావరణ కాలుష్యానికి కారణమైన వాయువులు ఏవి ?
ఆ. జంతువులు ఎందువలన నశించిపోతాయి ?
ఇ. 2050 నాటికి ఎలాంటి ప్రమాదం ఉందని శాస్త్రవేత్తలు అభిప్రాయపడుతున్నారు ?
ఈ. పై గద్యం చదివి ఒక ప్రశ్న తయారు చేయండి.

## విభాగము - II

**II. వ్యక్తీకరణ – సృజనాత్మకత (36 మార్కులు)**

**క్రింది ప్రశ్నలకు నాలుగైదు వాక్యాలలో సమాధానములు రాయండి.** **3 × 4 = 12 మా.**

5. లేఖ ప్రక్రియను గురించి వ్రాయండి ?
6. సజ్జన లక్షణాలను తెల్పండి ?
7. అయోధ్యానగరమును వర్ణించండి ?

**కింది ప్రశ్నలకు 8 నుండి 10 వాక్యాలలో జవాబులు వ్రాయండి.** **3 × 8 = 24**

8. “ఒక వ్యక్తి ఆలోచన ఆచరణగా మారితే ఏర్పడిన మహా సంస్థ ఎన్నో కొడగట్టిన దీపాలకు ఆశ్రయమిచ్చింది” గోరంత దీపాలు పాఠం ఆధారంగా వివరించండి.

(లేదా)

“పల్లెటూరి జీవితం ప్రశాంతంగా ఉంటుంది” మీ అభిప్రాయం తెల్పండి ?

9. రామాయణంలోని అన్నదమ్ముల అనుబంధాలను విశ్లేషించండి ?

(లేదా)

సీతాపహరణం గురించి వ్రాయండి.

10. కరోనా బారిన పడకుండా తీసుకోవలసిన జాగ్రత్తలను గురించి వివరిస్తూ ఒక లేఖ మిత్రునకు వ్రాయండి.

(లేదా)

అనాథ బాలికలను ఆదుకోవాలని ప్రబోధిస్తూ ఒక కరపత్రం రాయండి.

## విభాగము - III (32 మార్కులు)

**III. భాషాంశాలు :**

11. “లేమా! దనుజుల గెలువగ లేమా” ఈ వాక్యంలోని అలంకారాన్ని గుర్తించండి. **2 మా.**
12. ఈ క్రింది పద్యపాదానికి గణవిభజన చేసి ఏ పద్యపాదమో రాయండి. **2 మా.**

    అనవుడు నల్లనవ్వి కమలానన యిట్లను, లెస్సగాక యో

13. ఈ క్రింది ప్రశ్నలకు సూచించిన విధంగా జవాబులు రాయండి.

    అ) <u>ఉత్తములకు</u> పేద, ధనిక బేధాలుండవు. (గీత గీసిన పదానికి అర్థాన్ని తెల్పండి.) **1 మా.**

    ఆ) <u>వివరము</u>లో సర్పముంది. (గీత గీసిన పదానికి అర్థం గుర్తించి విడిగా రాయండి.) **1 మా.**

    1) రంధ్రము 2) ఆకాశము 3) నీరు

14. అ) గురువుల <u>ఆజ్ఞను</u> ధిక్కరించరాదు (గీత గీసిన పదానికి పర్యాయపదం రాయండి) **1 మా.**

    ఆ) ఇవ్వీటి మీద <u>నాగ్రహము</u> తగునె (గీత గీసిన పదానికి అర్థం గుర్తించి విడిగా రాయండి.) **1 మా.**

    1) కోపం, అక్కసు 2) దాహం, దప్పిక 3) కంచు, పైడి 4) శాపం, దీవెన

15. అ) <u>విద్దె</u> కలవాడు గౌరవం పొందుతాడు. (గీత గీసిన పదానికి ప్రకృతి రాయండి). **1 మా.**

    ఆ) తొలిసారి <u>బిచ్చము</u> అడిగిన వాడు శివుడు **1 మా.**

    (గీత గీసిన పదానికి ప్రకృతి పదం గుర్తించి విడిగా రాయండి)

    1) ఆహారము 2) భిక్షము 3) పాయసం 4) ధనం

16. అ) విష్ణువు <u>మత్స్యముగా</u> అవతరించాడు. (గీత గీసిన పదానికి వికృతి పదం రాయండి). 1 మా.

ఆ) <u>యాత్ర</u>లకు జనం తండోపతండాలుగా వచ్చారు. 1 మా.

గీత గీసిన పదానికి వికృతి వికృతి పదం రాయండి.

1) జాతర 2) విహారయాత్ర 3) విజ్ఞానయాత్ర

17. రామదాసు సీతాదేవికి <u>చింతాకు</u> పతకం చేయించాడు. 1 మా.

గీత గీసిన పదాన్ని విడదీసి రాయండి.

18. అందచందాలకు <u>పల్లెటూరు</u> పెట్టింది పేరు. 1 మా.

గీత గీసిన పదంలోని సంధిని గుర్తించి విడిగా రాయండి.

అ) సవర్ణదీర్ఘసంధి ఆ) గుణసంధి ఇ) టుగాగమ సంధి ఈ) ఉత్వసంధి

19. "ముద్దు + ఉంగరము" సంధి పదాలను కలిపి రాయండి. 1 మా.

20. <u>గోరంతదీపాలు</u> వృద్ధుడు వెలిగించాడు. (గీత గీసిన పదానికి విగ్రహవాక్యం రాయండి) 1 మా.

21. <u>చిత్రగ్రీవం</u> అందమైన పావురం (గీత గీసిన పదం ఏ సమాసమో రాయండి) 1 మా.

22. క్రింది పదాలలో ద్వంద్వ సమాస పదాన్ని గుర్తించి విడిగా రాయండి. 1 మా.

అ) మానవ చరిత్ర ఆ) మూడు కన్నులు ఇ) వన్నెచిన్నెలు ఈ) అసత్యము

23. "నీ మంచితనమే నీకు శ్రీరామరక్ష" (ఈ వాక్యంలోని జాతీయాన్ని గుర్తించి వ్రాయండి.) 2 మా.

24. 'కోపావేశం' ఈ జాతీయాన్ని ఉపయోగించి సొంతవాక్యం రాయండి. 2 మా.

25. "గుండెలు బరువెక్కడం" ఈ జాతీయాన్ని ఏ సందర్భములో ఉపయోగిస్తారు. 2 మా.

26. మాతా! తప్పు సైరుంపుమీ! 1 మా.

ఈ వాక్యాన్ని సరియైన ఆధునిక భాషా పరివర్తనం చెందిన వాక్యాన్ని గుర్తించి రాయండి.

అ) మాతా! తప్పును సైరింపుము. ఆ) తల్లీ! ఈ దోషమును సైరింపుము.

ఇ) తల్లీ! తప్పును క్షమించు. ఈ) తల్లీ! అందరి దోషాలు సైరింపుము.

27. "రవి నిన్న వచ్చాడు" ఈ వాక్యానికి వ్యతిరేకార్థ వాక్యాన్ని రాయండి. 1 మా.

28. క్రింది పదాలలో వ్యతిరేక అర్థాన్ని ఇచ్చే క్రియను గుర్తించి రాయండి. 1 మా.

అ) చదివి ఆ) చదువుతూ ఇ) చదవక ఈ) చదివితే

29. రాముడు రావణుని చంపెను. (ఈ కర్తరీ వాక్యాన్ని కర్మణీ వాక్యంగా మార్చి రాయండి.) 1 మా.

30. వాల్మీకి రామాయణాన్ని రచించాడు. (కర్తరీ వాక్యం)

రామాయణం వాల్మీకిచే .................... (ఈ కర్మణీ వాక్యాన్ని పూరించండి) 1 మా.

31. "ఆహా! ఎంత బాగుందో!" ఇది ఏ రకమైన వాక్యమో రాయండి. (ఆశ్చర్యార్థకమా/విధ్యర్థకమా) 1 మా.

32. "బడికి వెళ్ళు" – ఇది ఏ రకమైన వాక్యం ? (నిర్దేశకమా / ఆశ్చర్యార్థకమా) 1 మా.

33. "బాగా చదివితే, మార్కులు బాగా వస్తాయి"

ఇది ఏ రకమైన వాక్యమో గుర్తించి విడిగా రాయండి. 1 మా.

అ) శత్రర్థకం ఆ) విధ్యర్థకం ఇ) ఛేదర్థకం ఈ) అప్యర్థకం

✤ ✤ ✤

## జవాబులు

### విభాగము - I

**1. ప్రతి పదార్థము :**

| | | |
|---|---|---|
| ఆయేమి (ఆ + ఏమి) | = | ఆ ఏమిటి ? |
| పుణ్యావాసమున్ (పుణ్య + ఆవాసమున్) | = | పుణ్యానికి నిలయమైన |
| ఒక | = | ఒక |
| రాణివాసమున్ | = | రాజుభార్యను |
| తెచ్చినావా | = | బంధీగా తీసుకువచ్చావా? |
| ఏ హైందవుడైనన్ | = | ఏ భారతీయుడు అయినా |
| ఈ గతిన్ | = | ఈ విధంగా |
| అమర్యాదన్ | = | మర్యాద లేకుండా |
| ప్రవర్తించునే | = | నడుచుకొంటాడా |
| మా యజ్ఞన్ | = | నా యొక్క ఆజ్ఞను |
| గమనింపవో | = | పాటింపవా |
| జయమదోన్మాదంబునన్ (జయమద + ఉన్మాదంబునన్) | = | యుద్ధంలో విజయం పొందిన మత్తుతో |
| రేగి | = | విజృంభించి |
| నీయాయుస్సూత్రములు | = | నీ ప్రాణాలనే నూలుపోగులను |
| ఈవ | = | నీవే |
| త్రుంచుకొనెదో | = | త్రెంచుకొంటావా |
| ఔద్ధత్యము ఓర్వంజుమీ | = | పొగరుబోతుతనాన్ని సహింపను సుమా ! |

**భావము :** ఆ–ఏమిటి? పుణ్యానికి నిలయమైన ఓ అంతఃపురకాంతను బంధీగా పట్టి తీసుకువచ్చావా! ఏ భారతీయుడైనా ఈ విధంగా అమర్యాదగా ప్రవర్తిస్తాడా! నా ఆజ్ఞను నీవు గమనించలేదా! విజయం పొందిన గర్వపు మత్తుతో చెలరేగి నీ ప్రాణాలను నీకే ఆపద తెచ్చుకొంటావా! ఈ పొగరుబోతుతనాన్నీ నేను సహింపను సుమా!

**2. ప్రతి పదార్థము :**

| | | |
|---|---|---|
| నీరము | = | నీరు |
| తప్త లోహమునన్ | = | కాల్చిన ఇనుము నందు |
| నిల్చి | = | నిలబడి |
| అనామకమై | = | పేరులేనిదై |
| నశించున్ | = | నశిస్తుంది |
| ఆ నీరము | = | ఆ నీరే |
| నళినీదళ సంస్థితమై : నళినీదళ | = | తామరాకునందు |
| సంస్థితము + ఐ | = | ఉన్నదై |
| ముత్యము + అట్లు | = | ముత్యము వలె |
| తనర్చున్ | = | అలరిస్తుంది |
| ఆ నీరము | = | ఆనీరే |
| శుక్తిలోబడి | = | ముత్యపు చిప్పలోబడి |
| సంచిత | = | మిక్కిలి ఒప్పిదమైన |
| ప్రభన్ | = | ప్రకాశముతో |
| మణిత్వమున్ | = | మణియొక్క రూపమును |
| కాంచున్ | = | పొందుతుంది |
| అధమున్ | = | నీచుని |

| | | |
|---|---|---|
| మధ్యమున్ | = | మధ్యముని |
| ఉత్తమున్ | = | ఉత్తముడిని |
| కొల్చువారికిన్ | = | సేవించువారికి |
| పౌరుష | = | పురుషునకు సంబంధించిన |
| వృత్తులు | = | నడవడులు |
| ఇట్లు | = | ఈవిధంగానే ఉంటాయి. |

**భావము :** కాల్చిన ఇనుము మీద నీళ్ళు పడితే ఆవిరైపోయి పేరు లేకుండా పోతాయి. ఆ నీళ్ళే తామరాకు పైన పడితే ముత్యమువలె కనిపిస్తాయి. ఆ నీళ్ళే ముత్యపు చిప్పలో పడితే ముత్యాలులాగా మారతాయి. అలాగే మనిషి అధముడిని సేవిస్తే అధముడిగాను, మధ్యముడిని సేవిస్తే మధ్యముడిగాను, ఉత్తముడిని సేవిస్తే ఉత్తముడు అవుతాడు.

2. **పద్యపూరణ; పద్యభావము :**

ఉరుగుణవంతు డొడ్లు తన కొండపకారము చేయునప్పుడుం
బరహితమే యొనర్చు నొకపట్టున నైనను గీడు జేయగా
నెఱగడు : నిక్కమేకద యదెట్లన గవ్వము బట్టి యెంతయున్
దరువగ జొచ్చినం బెరుగు తాలిమినీయదె వెన్న భాస్కరా!

**భావము :** పెరుగును మానవులు కవ్వమును చేతబట్టి ఎంతగా చిలుకుతున్నప్పటికీ అది ఓర్చుకొని చిలుకుతున్న వారికి వెన్ననే ఇస్తుంది. అలాగే గుణవంతుడు తనకు ఇతరులు కీడు చేస్తున్నప్పటికీ వారికి అపకారము చేయకుండా, తాను వారికి ఉపకారమే చేస్తాడు.

(లేదా)

తన చూపంబుధి మీద జాచి శ్రవణద్వంద్వంబు రిక్కించి వం
చిన చంచద్భుజముల్ సముత్కట కటీసీమంబులన్ బూన్చితో
కనభోవీధికి బెంచి యంఘ్రులిటియంగా బెట్టుబిట్టాది గ్ర
క్కున నక్కొండ యడంగ ద్రొక్కి పయికిం గుప్పించి లంఘించుబోన్

**భావము :** హనుమంతుడు తనకంటి చూపును సముద్రము వైపు ప్రసరింపజేశాడు. రెండు చెవులూ రిక్కించి వంగి కదులుచున్న తన విశాలమైన నడుముపై ఆనించాడు. తోకను ఆకాశవీధికి పెంచి తన రెండు పాదాలను దగ్గరగా పెట్టి గట్టిగా గాలి పీల్చాడు. తాను నిలబడి కొండను ఒక్కసారిగా అణగద్రొక్కి ఎగిరిదూకాడు.

3. **వరుసక్రమంలో వ్రాయుట : జవాబులు**

అ, ఆ, ఈ, ఇ

4. **అపరిచిత గద్యం జవాబులు**

అ. బొగ్గుపులుసు వాయువు, గ్రీన్ హౌస్ వాయువు
ఆ. పర్యావరణ కాలుష్యమునకు
ఇ. 15 నుండి 35 శాతం జంతువులు నశించిపోతాయని
ఈ. మానవజాతి ప్రగతికి అద్భుతమైన సంకేతాలు తెల్పండి ?

## విభాగము - II

**II. వ్యక్తీకరణ – సృజనాత్మకత Short Answers : 3 × 4 = 12 మా.**

5. ప్రక్రియ : లేఖ :

మనకు దూరంగా ఉన్నవారి మనోభావాలను పంచుకోవడానికి ఉపయోగపడే ప్రక్రియ లేఖ. లేఖలను బంధువులకు, మిత్రులకు, అధికారులకు రాస్తారు. లేఖల్లో అధికారిక లేఖలు, ఆత్మీయ లేఖలు, విజ్ఞప్తులు... "లేఖలు ఆయా కాలాలకు సంబంధించినవే కానీ కొన్నిసార్లు అందులోని విషయాలు అన్ని కాలాలకు వర్తిస్తాయి.

6. ఇతరులు తమకు అపకారము చేసినా సజ్జనులు మాత్రం వారికి ఉపకారమే చేస్తారు. ఎప్పుడూ ఇతరులకు అపకారం తలపెట్టరు. సజ్జనులు తమ ధన, ప్రాణాలు పరహితం కోసమే వినియోగిస్తారు. ప్రత్యుపకారాన్ని కోరరు.

7. సరయూనదీ తీరంలో 'కోసల'దేశం ఉంది. దానిలోనిదే అయోధ్యానగరం. అయోధ్య అంటే యోధులకు జయించడానికి శక్యం కానిది అని అర్థం. దీనిని మనువు నిర్మించాడు.

**Essay Questions : 3 × 8 = 24 మా.**

**8. గోరంత దీపాలు :**

- అనాథ బాలురు గోరంత దీపాలు. ఆ దీపాల్ని నిల్పిన వ్యక్తి వృద్ధుడు, గ్రంథాలయాలు, ప్రార్థనాలయాలు నిర్మించాడు.
- మకుటం లేని మహారాజు విద్యానగరంలో దిక్కులేని వారికి ఆయనే దిక్కు.
- చదువుకయ్యే ఖర్చంతా ఆయనదే.
- అడుక్కుతింటున్న బాలుడికి చదువు చెప్పించాడు.
- ఆనందానికి తేలిపోవడం
- వృద్ధుని ఆలోచనతో ఒక సంస్థ వెలిసింది.
- ఆ గోరంత దీపాలే కొండత వెలుగు నిస్తాయి.

**(లేదా)**

- పల్లెటూరియందు చక్కని గాలి, ఎండ, నీరు, ఆహారం ప్రతి ఒక్కరికీ లభిస్తుంది.
- పచ్చని పొలాలు, ఎత్తైన చెట్లలో ప్రకృతి అందంగా ఉంటుంది.
- పాడి పంటలతో గ్రామాలు కళకళలాడుతుంటాయి.
- పొయ్యి కిందకీ పొయ్యి మీదకు కావలసినవన్నీ అక్కడే దొరుకుతాయి.
- గ్రామంలో చేతివృత్తుల వారికి గౌరవం, ఆదరణ ఉంటుంది.
- అన్నదమ్ముల్లాగా ప్రతి ఒక్కరు పరస్పరం సహకరించుకుంటారు.
- ఒకరి ఇంట్లో పెళ్ళయితే ఊరంతా పండుగలా చేసుకుంటారు.
- పండుగలు, తిరునాళ్ళు అన్ని వర్గాల వారు చేసుకుంటారు.
- అక్క, మామ, బావా ! బాబాయి, పిన్నీ అనే వరుసలతో అందరూ ఆప్యాయంగా పలకరించుకుంటారు.
- కష్టసుఖాలు, సంతోషాలు, దుఃఖాలు పంచుకునే మంచి మనసులు పల్లెటూళ్ళో కనిపిస్తాయి. అందుకే
- పల్లెటూళ్ళంటే నాకెంతో ఇష్టం.

**9.**

- రామాయణం ఆధారంగా అన్నదమ్ముల అనుబంధం ఎలా ఉండాలో, ఎలా ఉండకూడదో తెలుస్తుంది.
- రామలక్ష్మణ, భరత, శత్రుఘ్నుల మధ్య అనుబంధం ఆదర్శప్రాయంగా ఉంటుంది.
- వనవాస కాలంలో అన్నకు తోడుగా ఉండాలని లక్ష్మణుడు అన్నతో పాటే బయలుదేరుతాడు.
- త్రిలోకాధిపత్యం కన్నా అన్న సేవే గొప్పదని భరతుడు పాదుకా పట్టాభిషేకం చేసి రాముని పేరుతో పరిపాలన చేస్తాడే కాని, రాజ్యాధికారం కోరుకోలేదు.
- యుద్ధరంగంలో పడిపోయిన లక్ష్మణుని చూచి రాముడు చలించిపోతాడు.
- వాలి సుగ్రీవుల అనుబంధం ఆదర్శవంతమైనది కాదు. అపోహలకు, అపార్థాలకు, అధర్మానికి నిలయమైనది. ఒకరినొకరు తుదముట్టించుకోవడానికి పోరాటం చేస్తారు.
- రావణ, కుంభకర్ణ, విభీషణుల అనుబంధం కూడా ఆదర్శవంతమైనది కాదు.
- రావణుని అధర్మవర్తన తెలిసి కూడా అన్ననే అనుసరించిన కుంభకర్ణుడు దండించబడతాడు.
- ధర్మానికి కట్టుబడి రాముని పక్షం చేరిన విభీషణుడు గౌరవించబడ్డాడు.

**(లేదా)**

- సీతారాములు పంచవటిలో సుఖంగా జీవిస్తుంటారు.
- రావణుని చెల్లెలు శూర్పణఖ శ్రీరాముని అందానికి మోహపడి హద్దుమీరుతుంది.
- లక్ష్మణుడు శూర్పణఖ ముక్కుచెవులు కోస్తాడు.
- ఈ సంఘటనతో దండకారణ్యంలో ఉన్న ఖరుడు రామలక్ష్మణులపై దాడిచేస్తాడు.
- అంకపనుడు, శూర్పణఖ జరిగిన అవమానాన్ని, రాక్షస సంహారాన్ని, రావణాసురునికి వివరిస్తారు.
- శూర్పణఖ తన దురవస్థతో పాటు, సీత అందచందాలు రావణునికి వివరిస్తుంది.
- మారీచుని మాయలేడిగా పంపి సీత మనసును ఆకర్షించి, రామలక్ష్మణులను దూరం చేయమని రావణుడు కోరతాడు.
- సీత బంగారు లేడిని పట్టి తెమ్మని రాముని కోరుతుంది.

- రాముడు మాయలేడిని సంహరించుట మారీచుడు నిజరూపంతో రాముని గొంతుతో అరుస్తాడు.
- సీత అది మారీచుని మాయ అని తెలియక లక్ష్మణుని, రామునికి సాయంగా వెళ్ళమని కోరుతుంది.
- అదునుకై వేచి యున్న రావణుడు కపట వేషధారియై వచ్చి భిక్ష నెపముతో సీతనపహరించుట జరుగుతుంది.

**10.** **కరవది,**

**×××××××.**

మిత్రుడు సుబ్రహ్మణ్యంకు

శుభాభినందనలు.

మిత్రమా, గత సంవత్సరము నుండి ప్రపంచాన్ని పట్టి పీడిస్తున్న మహమ్మారి కరోనా వ్యాధి. పొడిదగ్గు, జ్వరము, తలనొప్పితో ప్రారంభమై ఊపిరితిత్తులను ఆక్రమించి శ్వాసను స్తంభింపచేస్తుంది. కోట్లాది ప్రాణాలను హరించిన వ్యాధి కరోనా. దీనికి మందు కనిపెట్టాలని ప్రపంచ వ్యాప్తంగా శాస్త్రవేత్తలు ఎంతో కృషి చేస్తున్నారు.

వ్యాధి బారిన పడకుండా ముందు జాగ్రత్తలు అవసరమని వైద్యులు సలహాలందిస్తున్నారు. వ్యక్తిగత దూరం పాటించుట, మాస్కులను ధరించుట వల్ల గాలి ఒకరి నుండి మరొకరికి సోకకుండుట, శానిటైజర్లతో చేతులను శుభ్రపరచుకొనుట, వేడి వేడి ఆహారపదార్థాలు తీసుకొనుట మంచిది. కడిగిన కూరగాయలు, పండ్లు ఫలాలనే ఉపయోగించుట, నిమ్మరసం, పసుపుతో ఆవిరిపట్టుట తప్పనిసరిగా చేయాలని చెపుతున్నారు. చేతులు కలుపకుండా నమస్కారం అలవాటు చేసుకోవడం మంచిదంటున్నారు.

కావున ఈ విషయం మన మిత్రులందరికీ తెలియజేయగలవు.

ఇట్లు,

నీ మిత్రుడు

రమణ.

**చిరునామా**

ఎల్. సుబ్రహ్మణ్యం

10వ తరగతి, అనంతపురం (పోస్టు)

యద్దనపూడి మండలం

ప్రకాశం జిల్లా

**(లేదా)**

**అనాద రక్షణ**

కదలండి !

మిత్రులారా ! సాయం చేయండి !!

ఈనాడు ఎన్నో కారణాల వల్ల కొంతమంది అనాథలవుతున్నారు. తల్లిదండ్రులు ప్రమాదంలో మరణించుట, భయంకర వ్యాధుల వల్ల, ప్రకృతి వైపరీత్యాల వల్ల ఎందరో బాలబాలికలు అనాథలవుతున్నారు. మనకు భగవంతుడే సంపదలిస్తున్నాడు. మానవ సేవయే మాధవ సేవ. మనకు ఉన్న దానిలో కొంతమొత్తం, అనాథ బాలబాలికల సంరక్షణకై వినియోగిద్దాం ! అనాథ బాలికాశ్రమాలను సందర్శించి, ధన, కనక, వస్తు రూపేణా సాయం చేద్దాం. దుస్తులు, ఆహార పదార్థాలు, అందచేద్దాం ! చదువుకునే బాలికలకు ఫీజులు, పుస్తకాల రూపేణా ఆదుకుందాం.

మనం అనాథలను ఆదుకుంటే భగవంతుడు మనకు కావలసిన సిరిసంపదలిస్తాడు. కదలండి. ఒక మంచి పనిచేద్దాం ! రండి.

ఇట్లు

అనాథ బాలికల సంరక్షణ సమితి

ఒంగోలు

## విభాగము - III

11. యమకాలంకారము
12. అనవు | డు నల్ల | నవ్వి క | మలాన | న యిట్ల | ను, లెస్స | గాక యో

    I I I | I U I | U I I | I U I | I U I | I U I | U I U
    
    న | జ | భ | జ | జ | జ | ర

    న, జ, భ, జ, జ, జ, ర – గణాలు

    యతి – 1–11 (అ, లా) చెల్లింది.

    పాదంలో 21 అక్షరాలు ఉన్నవి. కావున ఇది చంపకమాల.
13. అ) గొప్పవారు

    ఆ) రంధ్రము
14. అ) ఉత్తర్వు, ఒట్టు, ఆదేశం

    ఆ) కోపం, అక్కసు
15. అ) విద్దె

    ఆ) భిక్షము
16. అ) మచ్చెము

    ఆ) జాతర
17. చింతాకు = చింత + ఆకు
18. ఇ
19. ముద్దుటుంగరము
20. గోరంతైన దీపాలు
21. బహువ్రీహి సమాసము
22. ఇ
23. శ్రీరామరక్ష
24. సహజంగా పెద్దలు కోపావేశాలకు గురియై ఆరోగ్యాన్ని కోల్పోతారు.
25. మిక్కిలిగా బాధపడుతున్న సందర్భంలో దీని వాడతారు.
26. ఇ
27. రవి నిన్న రాలేదు.
28. ఇ
29. రావణుడు రాముని చేత చంపబడెను.
30. రచించబడినది.
31. ఆశ్చర్యార్థకం
32. నిర్దేశార్థకం
33. ఇ

# SSC PUBLIC EXAMINATIONS : 2021

## MODEL PAPER - 2

## FIRST LANGUAGE-TELUGU

**Class : X** **Max.Marks : 100** **Time : 3.15 Hrs.**

విద్యార్థులకు సూచనలు :

*1. ప్రశ్నాపత్రంలో మూడు విభాగాలుంటాయి.*

*2. ప్రశ్నపత్రం చదువుకోవడానికి 15 ని॥లు, జవాబులు రాయడానికి 3 గం॥లు సమయం ఉంటుంది.*

*3. అన్ని ప్రశ్నలకు సమాధానాలు సమాధాన పత్రంలోనే బుక్‌లెట్ రాయాలి.*

*4. సమాధానాలు స్పష్టంగా, గుండ్రంగా రాయాలి.*

### విభాగము - I

**I. అవగాహన - ప్రతిస్పందన (32 మార్కులు)**

**1. ఈ క్రింది పద్యములలో ఒకదానికి ప్రతిపదార్థం రాయండి.** **1 × 8 = 8 మా.**

"ఆ–యేమి? యొక రాణివాసమును బుణ్యావాసమున్ దెచ్చినా
వాః యే హైందవుడైన నీగతి నమర్యాదన్ బ్రవర్తించునే ?
మా యాజ్ఞన్ గమనింపవో? జయమదోన్మాదంబునన్ రేగి నీ
యాయుస్సూత్రము లీవ త్రుంచుకొనెదో? యౌద్ధత్య మోర్వన్‌జుమీ".

(లేదా)

తన చూపంబుధిమీఁదఁ జాచి శ్రవణద్వంద్వంబు రిక్కించి వం
చిన చంచద్భుజముల్ సముత్కటకటీసీమంబులన్ బూన్చితీరుతో
కనభోవీథికిఁజెంచియంఘ్రులిఱియంగాఁబెట్టి బిట్టాది గ్ర
క్కుననక్కొండ యడంగఁద్రుక్కి పయికిం గుప్పించి లంఘించుచోన్ ద్రో

**2. ఈ క్రింది పద్యాలలో ఒక దానిని పాదభంగం లేకుండా పూరించి భావం రాయండి.** **1 × 8 = 8 మా.**

కరిరాజున్ బిసతంతు ........................................................ సుధాధారానుకారోక్తులన్

(లేదా)

అనవుడు నల్లనవ్వి .................................................. యభీప్సితాన్నముల్

**3. రామాయణంలోని ఒక కాండ నుండి ఇచ్చిన క్రింది సంఘటనలను వరుస క్రమంలో రాయండి.** **8 మా.**

అ. అన్నా! ఈ పాదుకల మీదనే రాజ్యపాలనా భారాన్ని ఉంచుతాను.

ఆ. శ్రీరాముడు సీతాలక్ష్మణ సమేతంగా అత్రిమహర్షి ఆశ్రమానికి వెళ్ళాడు.

ఇ. భరతుని అభ్యర్థన మేరకు శ్రీరాముడు పాదుకలను అనుగ్రహించాడు.

ఈ. భరతుడు నందిగ్రామం చేరుకొని పాదుకలకు పట్టాభిషేకం చేశాడు.

**4. ఈ క్రింది అపరిచిత గద్యాన్ని చదివి, ఇచ్చిన ప్రశ్నలకు సమాధానాలు రాయండి.** **8 మా.**

శ్రీకృష్ణదేవరాయలు 16వ శతాబ్దంవాడు. సాహిత్యంపై ప్రత్యేక అభిమానం కలవాడు. భువన విజయమనే సభామంటపంలో సాహిత్య గోష్ఠి నిర్వహించేవాడు. అనేక కవి పండితులను పోషించేవాడు. ఆయన ఆస్థానంలో 8 మంది ప్రసిద్ధ కవులను అష్టదిగ్గజాలు అని పిలిచేవారు. అందులో అల్లసాని పెద్దన అగ్రగణ్యుడు. వారిలో తెనాలి రామకృష్ణుడు వికటకవిగా పేరు పొందాడు. రాయలు రాజు మరియు కవి. "దేశభాషలందు తెలుగు లెస్స" అని చాటాడు. ఆయన కాలం తెలుగుభాషకు స్వర్ణయుగమై భాసిల్లింది.

ప్రశ్నలు :

1. భువన విజయమనే సభామంటపంలో ఏమి నిర్వహించేవారు ?
2. శ్రీ కృష్ణదేవరాయలు ఎవరిని పోషించాడు ?
3. శ్రీ కృష్ణదేవరాయల వారి ఆస్థాన కవులను ఏమని పిలిచేవారు ?
4. వికటకవి అని ఎవరిని పిలుస్తారు ?

## విభాగము - II

**II. వ్యక్తీకరణ – సృజనాత్మకత (36 మార్కులు)**

**క్రింది ప్రశ్నలకు నాలుగైదు వాక్యాలలో సమాధానములు రాయండి. 3 × 4 = 12 మా.**

5. సముద్ర లంఘనం పార్శ్యభాగ రచయిత అయ్యలరాజు రామభద్రుదుని గురించి మీ సొంత వాక్యాలలో రాయండి.
6. మీకున్న జానపదుని జాబు లేఖ ప్రక్రియకు చెందినది. కనుక లేఖను గూర్చి మీకు తెలిసిన విషయాలు రాయండి?
7. త్రిజట పాత్రను గూర్చి రాయండి.

**కింది ప్రశ్నలకు 8 నుండి 10 వాక్యాలలో జవాబులు వ్రాయండి. 3 × 8 = 24**

8. గోరంత దీపాలు పాఠంలోని విద్యాలయం ఆవరణ వర్ణనను బట్టి మీ పాఠశాలను గూర్చి వర్ణించండి.

(లేదా)

శిశువుల పెంపకంలో పక్షులకు, మానవులకు మధ్యనున్న, సామ్యములు గూర్చి రాయండి.

9. రామాయణ ప్రాశస్త్యాన్ని గూర్చి రాయండి.

(లేదా)

సీతారామ కళ్యాణాన్ని గురించి రాయండి.

10. పేదలకు దానం చేయడం వలన మనం పొందే మేలును గురించి తెలియజేస్తూ, మిత్రునికి లేఖ రాయండి.

(లేదా)

హనుమంతుడి సముద్ర లంఘనానికి ముందు మహేంద్రగిరిపై జాంబవంతుడు, అంగదుడు వంటి వానరవీరులకు మధ్య జరిగిన సంభాషణను గూర్చి రాయండి.

## విభాగము - III

**III. భాషాంశాలు : (32 మార్కులు)**

11. శ్రీమంత్ చొక్కా మల్లెపూవులా తెల్లగా ఉంది. **2 మా.**
(ఈ వాక్యంలో ఉన్న అర్థాలంకారంను గుర్తించి రాయండి)

12. అనజ్యోతుల నీ పతివ్రతులఁ బాపాచారులైడాయు భూ **2 మా.**
(ఈ పద్యపాదాన్ని గణవిభజన చేసి ఏ పద్యపాదమో తెలియజేయండి)

13. క్రింది ప్రశ్నలకు సూచించిన విధంగా జవాబులు రాయండి.

అ) పావురాలు తమ యజమాన్ని ఇంటిపైన <u>చెక్కర్లు</u> కొడతాయి **1 మా.**
(గీత గీసిన పదానికి అర్థం రాయండి)

ఆ) కోటి విద్యలు <u>ఉదర</u> పోషణకే (గీత గీసిన పదానికి అర్థం గుర్తించి విడిగా రాయండి.) **1 మా.**
1) తల 2) మెడ 3) పొట్ట 4) కంఠము

14. అ) శ్రీరాముడు <u>కార్ముకము</u> ధరించాడు. (గీత గీసిన పదానికి పర్యాయ పదాలు రాయండి) **1 మా.**

ఆ) బ్రహ్మజ్ఞానం కలిగినవారు <u>బ్రాహ్మణులు</u>
(గీత గీసిన పదానికి పర్యాయపదాలు గుర్తించి విడిగా రాయండి) **1 మా.**
1) భూసురులు, ద్విజులు, విప్రులు 2) వేదశ్రీలు, చరాచరులు
3) సురతి, నిశాచరులు 4) గగనచరులు, వాయుచరులు

15. అ) సర్వజీవులకు ఆహారం అవసరం. (గీత గీసిన పదానికి వికృతి పదం రాయండి) 1 మా.

ఆ) కాగల కార్యము గంధర్వులు తీర్చారు 1 మా.

(గీత గీసిన పదానికి వికృతిపదం గుర్తించి విడిగా రాయండి)

1) కయ్యము 2) కర్జము 3) కప్పము 4) కర్జూరము

16. అ) లచ్చి ఉంటేనే పనులు పూర్తవుతాయి. 1 మా.

(గీత గీసిన పదానికి ప్రకృతి పదం గుర్తించి విడిగా రాయండి).

ఆ) చదువుకొనుటకు పొత్తము తెరవాలి. 1 మా.

(గీత గీసిన పదానికి ప్రకృతి పదం గుర్తించి విడిగా రాయండి)

1) పుష్పము 2) పువ్వు 3) పుస్తకము 4) పున్నమి

17. హనుమంతుడు మహేంద్రగిరి నుంచి ఎగిరాడు. 1 మా.

(గీత గీసిన పదాన్ని విడదీసి రాయండి)

18. శివ + ఐక్యం (సంధి కలిపి రాయండి) 1 మా.

19. అయోధ్యలో రామాలయం నిర్మిస్తున్నారు. 1 మా.

(గీత గీసిన పదంలోని సంధిని గుర్తించి విడిగా రాయండి)

1) గుణసంధి 2) వృద్ధి సంధి 3) అత్వసంధి 4) సవర్ణదీర్ఘసంధి

20. ఆరోగ్యానికి కూరగాయలు మంచిది. (గీత గీసిన పదానికి విగ్రహవాక్యం రాయండి) 1 మా.

21. నంద్యాల అంటే నవనందులు వెలిసిన ప్రాంతం (గీత గీసిన పదం ఏ సమాసమో రాయండి) 1 మా.

22. క్రింది పదాలలో షష్ఠీ తత్పురుష పదాన్ని గుర్తించి విడిగా రాయండి. 1 మా.

1) రాజాజ్ఞ 2) కర్ణాటక దేశము 3) స్వధర్మము 4) నవనాడులు

23. శ్రీరాముడు కనిపించక సుగ్రీవుడి గుండె గుభేలుమంది. 2 మా.

(ఈ వాక్యంలోని జాతీయాన్ని గుర్తించి వ్రాయండి.)

24. నిమ్మకు నీరెత్తటం – అనే జాతీయాన్ని ఉపయోగించి సొంతవాక్యం రాయండి. 2 మా.

25. పాలు పంచుకొను – అనే జాతీయాన్ని ఏ సందర్భములో ఉపయోగిస్తారో రాయండి. 2 మా.

26. ఎగరటము అనే కార్యక్రమము విజయవంతముగా ముగిసినది. 1 మా.

ఈ వాక్యాన్ని సరియైన ఆధునిక భాషా పరివర్తనం చెందిన వాక్యాన్ని గుర్తించి రాయండి.

అ) ఎగరటం అనే కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

ఆ) ఎగరుట అనే కార్యక్రమము విజయవంతంగా ముగిసిందిగా.

ఇ) ఎగరటం అనే కార్యక్రమము విజయవంతంగా ముగిసినది.

ఈ) ఎగురుట అనే కార్యక్రమం విజయవంతంగా ముగిసినది.

27. ప్రజలంతా సుఖసంతోషాలతో ఉన్నారు. (ఈ వాక్యానికి వ్యతిరేకార్థ వాక్యాన్ని రాయండి.) 1 మా.

28. క్రింది పదాలలో వ్యతిరేకార్థాన్నిచ్చే క్రియను గుర్తించి రాయండి. 1 మా.

అ) తిని ఆ) తినక ఇ) తింటూ ఈ) తింటే

29. కాళిదాసు మేఘసందేశం రాసాడు. **(ఈ కర్తరీ వాక్యాన్ని కర్మణీ వాక్యంగా మార్చి రాయండి.)** 1 మా.

30. శ్రీరాముడు వైష్ణవ ధనుస్సును ఎక్కుపెట్టాడు. **(ఈ వాక్యం కర్మణివాక్యంగా మార్చినపుడు ఇలా ఉంటుంది)**

శ్రీరాముని చేత వైష్ణవ ధనుస్సు .................... (ఖాళీని పూరించండి) 1 మా.

31. మహేంద్ర ఏమి చేస్తున్నాడు ? **(ఇది ఏ రకమైన వాక్యమో రాయండి.)** 1 మా.

32. "నీవు వెడితే పని పూర్తవుతుంది". (ఇది ఏ రకమైన వాక్యమో రాయండి) 1 మా.

33. "నీకు ఉద్యోగం లభించు గాక" – (ఇది ఏ రకమైన వాక్యమో గుర్తించి రాయండి) 1 మా.

అ) ఆశీరర్థక ఆ) అనుమత్యర్థక ఇ) ఆశ్చర్యార్థక ఈ) నిషేధార్థక

✤ ✤ ✤

# SSC PUBLIC EXAMINATIONS : 2021

## MODEL PAPER - 3

## FIRST LANGUAGE-TELUGU

**Class : X** **Max.Marks : 100** **Time : 3.15 Hrs.**

**I. అవగాహన – ప్రతిస్పందన (32 మార్కులు)**

**1. ఈ క్రింది పద్యములలో ఒకదానికి ప్రతిపదార్థం రాయండి. 1 × 8 = 8 మా.**

"వేద పురాణశాస్త్ర పదవీ నదవీయసియైన పెద్దము
త్తైదువ కాశికానగర హాటకపీఠ శిఖాధిరూఢ య
య్యాదిమశక్తి సంయమివరా! యిటురమ్మని పిల్చెహస్తసం
జ్ఞాదరలీల రత్న ఖచితాభరణంబులు ఘల్లుఘల్లనన్".

(లేదా)

శివరాజంతట మేల్ముసుంగు దెరలో స్నిగ్ధాంబుదచ్ఛాయలో
నవసౌదామిని బోలు నా యవనకాంతా రత్నమున్ భక్తి గౌ
రవముల్ వాటిగ జూచి పల్కె "వనితారత్నంబులీ భవ్యహైం
దవ భూజంగమ పుణ్యదేవతలు మాతా! తప్పు సైరింపుమీ!

**2. ఈ క్రింది పద్యాలలో ఒకదానిని పాదభంగం లేకుండా పూరించి భావం రాయండి. 1 × 8 = 8 మా.**

తన చూపంబుధి మీద జాచి ....................................................... లంఘించుచోన్

(లేదా)

నీరము తప్త లోహమున నిల్చి ............................................ గొల్చువారికిన్

**3. ఉపవాచక కాండలోని క్రింది వాక్యములను సంఘటన క్రమములో అమర్చండి. 8 మా.**

అ. వశిష్ఠుని ఆజ్ఞ మేరకు దూతలు భరత శత్రఘ్నులకు తీసుకొని రావడానికి వెళ్ళారు.

ఆ. తండ్రి అంత్యక్రియలను భరతుడు నిర్వర్తించాడు.

ఇ. మరణించిన దశరథుని దేహాన్ని ఒక తైలద్రోణిలో భద్రపరిచారు.

ఈ. ఏడు రోజులు ప్రయాణించి ఎనిమిదవనాడు భరత శత్రుఘ్నులు అయోధ్యకు చేరుకున్నారు.

**4. ఈ క్రింది అపరిచిత గద్యాన్ని చదివి, ఇచ్చిన ప్రశ్నలకు సమాధానాలు రాయండి. 8 మా.**

శ్రీశ్రీ అసలు పేరు శ్రీరంగం శ్రీనివాసరావు. ఆయన భావ కవిత్వముపై తిరుగుబాటు బావుటా ఎగురవేసి అభ్యుదయ ఉద్యమానికి నాంది పలికాడు. ఆ తర్వాతాలు విప్లవ కవిత్వానికి స్ఫూర్తి నిచ్చాడు. "అనితర సాధ్యం నా మార్గం" అని చాటిన ప్రజాకవి. "మహాప్రస్థానం" కావ్యం "సిరిసిరిమువ్వ శతకం" ఆయనకు మంచి పేరు ప్రతిష్ఠలు తెచ్చిపెట్టాయి. ఆయన సమాజాన్ని చైతన్యపరిచే రచనలు ఎన్నో చేశాడు. అందుకే సాహిత్య విమర్శకులు ఆయనను అభ్యుదయ కవిత్వానికి యుగకర్త అని పిలుస్తారు.

**ప్రశ్నలు :**

1. శ్రీశ్రీ అసలు పేరు ఏమిటి ?
2. ఆయన అభ్యుదయ భావాలు దేనికి స్ఫూర్తినిచ్చాయి ?
3. తన రచనాశైలిలో ఆయన ఏమని చాటుకున్నాడు ?
4. శ్రీశ్రీకి కీర్తి ప్రతిష్ఠలు తెచ్చిన రచనలు ఏవి ?

**II. వ్యక్తీకరణ – సృజనాత్మకత (36 మార్కులు)**

**క్రింది ప్రశ్నలకు నాలుగు (లేదా) ఐదు వాక్యాలలో సమాధానములు రాయండి.** **3 × 4 = 12 మా.**

5. జానపదుని జాబు పాఠ్యభాగ రచయిత గురించి తెలపండి.
6. గోరంత దీపాలు పాఠ్యభాగ నేపథ్యము వివరించండి.
7. మంథర పాత్ర స్వభావాన్ని వివరించండి.

**కింది ప్రశ్నలకు 8 నుండి 10 వాక్యాలలో జవాబులు వ్రాయండి.** **3 × 8 = 24**

8. పాఠము ఆధారముగా సోన్‌దేవుని మనస్తత్వాన్ని వివరించండి ?

(లేదా)

"పల్లెటూళ్ళు ప్రశాంత జీవన సౌఖ్యానికి పుట్టిళ్ళు" దీనిని సమర్థిస్తూ రాయండి.

9. వాల్మీకి మహర్షి రామాయణము రాయడానికి గల కారణములు వివరించండి.

(లేదా)

సీతారాములు అరణ్యవాసానికి దారితీసిన పరిస్థితులు వివరించండి.

10. పేదలకు దానము చేయడం వలన మనము పొందే మేలును గురించి తెలియజేస్తూ మిత్రునికి లేఖ రాయండి.

(లేదా)

విద్యాలయం ఆవరణ ఎలా ఉందో పాఠములో వర్ణించిన విధానము చదివారు గదా! దీని ఆధారముగా మీ పాఠశాలను గురించి వర్ణించండి.

**III. భాషాంశాలు : (32 మార్కులు)**

11. శ్రీమంత్ చొక్కా మల్లెపువ్వులా తెల్లగా ఉంది. దీనిలోని అలంకారమును గుర్తించి రాయండి. వివరించండి.
12. శివరాజంతట మేల్కుసుంగు దెరలో స్నిగ్ధాంబుధచ్ఛాయలో ఈ పద్యపాఠము ఏ పద్యమో గణ విభజన ద్వారా తెలిపి లక్షణాలు రాయండి.
13. అ. <u>చిత్రగ్రీవము</u> చాలా అందమైన పక్షి. గీత గీచిన పదానికి అర్థము తెలపండి.

    ఆ. కాకి <u>పయోనిధి</u>లో రెట్టవేస్తే ఏమి అవుతుంది. గీత గీచిన పదానికి అర్థము గుర్తించండి.

    1) చెరువు 2) సముద్రము 3) కాలవ 4) బావి
14. అ. '<u>ధరాధరము</u>' నెక్కి హనుమంతుడు లంఘించెను. గీత గీచిన పదానికి పర్యాయపదము రాయండి.

    ఆ. <u>పారాశర్యుండు</u> వేదములను విభజించెను. గీత గీచిన పదానికి పర్యాయపదములను గుర్తించండి.

    1) వేదవ్యాసుడు, వశిష్ఠుడు 2) విశ్వామిత్రుడు, వేదవ్యాసుడు

    3) వేదవ్యాసుడు, కృష్ణ ద్వైపాయనుడు 4) వేదవ్యాసుడు, వాల్మీకి
15. అ. ఆ మహారాజ్ఞి ఆదేశమును పాటిద్దాం. గీత గీచిన పదానికి వికృతి రాయండి.

    ఆ. బిడ్డల <u>దోషములను</u> తల్లిదండ్రులు మన్నింతురు. గీత గీచిన పదానికి సరైన వికృతి గుర్తించండి.

    1) దోసము 2) ద్వేషము 3) దేశము 4) ద్విషము
16. అ. మన ఆలోచనలు <u>తిరముగా</u> ఉండాలి. గీత గీచిన పదానికి ప్రకృతి రాయండి.

    ఆ. ప్రతి మనిషికి <u>విద్దె</u> ఎంతో అవసరము. గీత గీచిన పదానికి సరైన ప్రకృతి గుర్తించండి.

    1) విద్య 2) మిద్య 3) పద్య 4) గద్య
17. మా ఊరి <u>దేవాలయము</u> ఎంతో పెద్దది. గీత గీచిన పదమును విడదీసి రాయండి.
18. పుణ్య + అంగన – కలిపి రాయండి.
19. <u>పల్లెటూరు</u> వాతావరణము ఎంతో బాగుంటుంది. గీత గీచిన పదములో సంధిని గుర్తించండి.

    1) ఉత్వసంధి 2) టుగాగమసంధి 3) ఇత్వసంధి 4) సవర్ణదీర్ఘసంధి

20. రైతు <u>దీనగతి</u> ఎవరు పట్టించుకుంటారు. గీత గీచిన పదానికి విగ్రహవాక్యము రాయండి.

21. <u>శిరీష పుష్పము</u> చాలా మృదువైనది. గీత గీచిన పదము ఏ సమాసము.

22. <u>వేపచెట్టు</u> గాలి ఆరోగ్యానికి ఎంతో మంచిది. గీత గీచిన పదము ఏ సమాసమో గుర్తించండి.

1) ద్వంద్వ సమాసము   2) అవ్యయీభావ సమాసము

3) రూపక సమాసము   4) సంభావన పూర్వపద కర్మధారయ సమాసము

23. ఉపాధ్యాయులు ఎంత చెప్పినా విద్యార్థులు నిమ్మకు నీరెత్తినట్లుగా ఉంటారు. ఈ వాక్యములోని జాతీయాన్ని గుర్తించండి.

24. శ్రీరామరక్ష. ఈ జాతీయాన్ని ఉపయోగించి సొంతవాక్యం రాయండి.

25. 'గుండెలు బరువెక్కడం' ఈ జాతీయాన్ని ఏ సందర్భములో ఉపయోగిస్తారు.

26. 'మా యాజ్ఞన్ గమనింపవో' ఆధునిక భాషలోకి మార్చిన సరైన వాక్యమును గుర్తించండి.

1) మా ఆజ్ఞను గమనింపవా   2) మా అనుమతి గమనింపవా

3) మా అజ్ఞానం గమనింపవా   4) మా జ్ఞానం గుర్తులేదా.

27. ఆమె చెడుమాటలు వినదు – ఈ వాక్యానికి వ్యతిరేకార్థక వాక్యం రాయండి.

28. క్రింది పదాలలో వ్యతిరేకార్థాన్నిచ్చే క్రియను గుర్తించండి.

1) తిని   2) తినక   3) తింటూ   4) తింటే

29. వాల్మీకి రామాయణమును రచయించెను. ఈ కర్తరి వాక్యాన్ని కర్మణి వాక్యముగా మార్చండి.

30. ఉపాధ్యాయునిచే పాఠము బోధింపబడినది. ఈ వాక్యమును కర్తరిగా మార్చండి.

31. అల్లరి చేయవద్దు – ఈ వాక్యము ఏ రకమైనది.

32. మీరు లోపలికి రావచ్చు – ఇది ఏ రకమైన వాక్యము.

33. దయచేసి సహాయము చెయ్యండి. ఇది ఏ రకమైన వాక్యము గుర్తించండి.

1) ప్రశ్నార్థకము   2) ఛేదర్థకము   3) ప్రార్థనార్థకము   4) విధ్యర్థకము

✤ ✤ ✤